This Question Paper contains 4 printed pages.

**New Pattern**
**02T (A)**

# TELUGU, Paper - II

**(First Language)**
**(Group A)**
Parts A and B

**Time : 2 Hours, 45 Minutes** **Maximum Marks : 40**

**సూచనలు :**

1) ఈ ప్రశ్న పత్రంలో **Part – A, Part – B** విభాగాలుంటాయి.
2) **Part – A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part – A** కు సమాధాన పత్రంలో, **Part – B** కు ప్రశ్న పత్రంలోనే సమాధానాలు రాయాలి.
3) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక **(Internal choice)** ఉంటుంది.
4) మొదటి 15 ని॥లు ప్రశ్న పత్రం చదవడానికి, మిగిలిన 2.30 ని॥లు సమాధానములు రాయడానికి కేటాయించాలి.

---

## Part - A

**Time : 2 Hours** **Marks : 30**

I. అవగాహన – ప్రతిస్పందన : (12 మార్కులు)

అ) 1) క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి. **4 × 1 = 4**

అ) మారీచుణ్ణి వధించి శ్రీరాముడు వెనుదిరిగాడు.

ఆ) రావణుడు సీతాదేవిని తీసుకొని ఆకాశమార్గం పట్టాడు.

ఇ) జటాయువు రావణుణ్ణి ఎదిరించాడు.

ఈ) లక్ష్మణుడు వెళ్ళడాన్ని గమనించాడు రావణుడు.





www.sakshieducation.com

www.sakshieducation.com



ఆ) క్రింది అపరిచిత పద్యమును చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి. **4 × 1 = 4**

పూజ కన్న నెంచ బుద్ధి ప్రధానంబు
మాట కన్న నెంచ మనసు దృఢము
కులము కన్న నెంచ గుణము ప్రధానంబు
విశ్వదాభిరామ! వినురవేమ!

ప్రశ్నలు :

2) పూజ కన్నా ప్రధానమైనది ఏది?

3) కులము కంటే ఏది ప్రధానమైనది?

4) ఈ పద్యం రాసిన కవి ఎవరు?

5) పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

ఇ) క్రింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 × ½ = 2**

కాశీరాజుకు అంబ, అంబిక, అంబాలిక అనే ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారికి కాశీరాజు స్వయంవరం ప్రకటించాడు. తమ్ముడు విచిత్రవీర్యుని కోసం స్వయంవరానికి భీష్మాచార్యుల వారు వెళ్ళారు. అక్కడి వాళ్ళందరూ ఆయనను చూసి విచిత్రంగా మాట్లాడారు. బ్రహ్మ చర్యంతో ఉంటానని ప్రతిజ్ఞ చేసిన భీష్ముడు స్వయంవరానికి వచ్చాడని ఆశ్చర్య పోయారు. భీష్ముడు ముగ్గురినీ చేయిపట్టి తీసుకువెళ్తుంటే అక్కడున్న రాజులందరూ భీష్ముని మీదికి యుద్ధానికి వచ్చారు. భీష్ముడు వారందరినీ ఓడించాడు.

ప్రశ్నలు :

6) కాశీరాజు కుమార్తెలు ఎవరు?

7) విచిత్ర వీర్యుని అన్న ఎవరు?

8) భీష్ముడు ఏమని ప్రతిజ్ఞ చేశాడు?

9) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.



www.sakshieducation.com

ఈ) క్రింది వార్తను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × ½ = 2

(ఆంధ్రభూమి) : 2016–17 ఆర్థిక సంవత్సరానికి ఏ.పి.రాష్ట్ర బడ్జెట్ ను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మార్చి 10, 2016 న శాసన సభకు సమర్పించారు. 2016–17 లో వృద్ధిరేటును 15 శాతంగా బడ్జెట్‌లో అంచనావేశారు. 20 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించడంతో పాటు అమరావతిలో సైన్స్ సిటీ, ఓర్వకల్లులో 27,288 ఎకరాల్లో మెగా ఇండస్ట్రియల్ హబ్, దొనకొండలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ప్రశ్నలు :

10) ఏ.పి. రాష్ట్ర బడ్జెట్‌ను శాసన సభకు సమర్పించిందెవరు?

11) 2016–17 లో వృద్ధిరేటు ఎంత శాతంగా అంచనా వేశారు?

12) దొనకొండలో ఏమి ఏర్పాటు చేయనున్నారు?

13) పై వార్త ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (18 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి. 2 × 2 = 4

14) శ్రీరాముని పాత్ర స్వభావాన్ని వివరించండి.

15) 'పతిని అనుసరించుటయే సతికి ధర్మం. సుఖప్రదం, శుభప్రదం'. అన్న సీత మాటల ద్వారా మీరు ఏమి గ్రహించారు?

ఆ) క్రింది ప్రశ్నలకు పది పన్నెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 1 × 4 = 4

16) సీతారామ కళ్యాణమును మీ సొంత మాటల్లో వివరించండి.

లేదా

'చెప్పుడు మాటలు చేటుకు కారణం' అని రామాయణం ఆధారంగా ఎలా సమర్థిస్తావు?



www.sakshieducation.com

www.sakshieducation.com



ఇ) క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు పదివాక్యాలకు తగ్గకుండా సమాధానాలు రాయండి. $2 \times 5 = 10$

ప్రతి విభాగం నుండి 1 ప్రశ్నకు తప్పకుండా సమాధానం రాయాలి.

17) మీ పాఠంలో హనుమంతుని శక్తి యుక్తులను వర్ణించిన కవిని ప్రశంసిస్తూ, అతని రచనలు చదవమని సలహా ఇస్తూ మిత్రునికి లేఖ రాయండి.

లేదా

'ఆరుబయట మలవిసర్జన' ఎంతటి ప్రమాదకరమో వివరిస్తూ వ్యాసం రాయండి.

18) ఒక ప్రముఖ రచయిత్రి మీ పాఠశాల వార్షికోత్సవం లో పాల్గొనడానికి వస్తున్న సందర్భంలో వారిని మీరు ఏమి ప్రశ్నించ దలచుకున్నారో ప్రశ్నావళిని తయారు చేయండి.

లేదా

'స్వచ్ఛభారత్' కార్యక్రమం గురించి ఒక వ్యాసం రాయండి.



www.sakshieducation.com

This Question Paper contains 4 printed pages.

**New Pattern**
**02T (B)**

# TELUGU, Paper - II

**(First Language)**
**Group - A**
Parts A and B

**Time : 2 Hours, 45 Minutes** **Maximum Marks : 40**

---

**సూచనలు :**

1. ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను సూచించు అక్షరాన్ని బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part - B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంలోనే రాసి **Part - A** సమాధాన పత్రానికి జత చేసి యివ్వవలెను.

## Part - B

**Time : 30 Minutes** **Marks : 10**

**III.** భాషాంశాలు : (పదజాలం – వ్యాకరణం) (10 మార్కులు)

ఈ క్రింది ప్రశ్నలలో సరియైన సమాధానాన్ని ఎన్నుకొని, బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని రాయండి.
**20 × ½ = 10**

1. అందుఁ జూడా కర్ణుడను పరివ్రాజకుడు గలడు.
(ఆధునిక వచన వాక్యాన్ని గుర్తించండి) [ ]

(A) అక్కడ చూడాకర్ణుడు అనే సన్యాసి ఉన్నాడు.

(B) అక్కడ చూడాకర్ణుడనే వ్యక్తి ఉన్నాడు.

(C) అక్కడ చూడాకర్ణుడనే స్వామి గలడు

(D) అందు చూడాకర్ణుడనే సన్యాసి గలడు

2. మాయింటికిం గుడువ రమ్ము! (ఆధునిక వచన వాక్యాన్ని గుర్తించండి) [ ]

(A) మాయింటికి భోజనానికి రావద్దు (B) మాయింటిలో అన్నం వండేందుకు రా

(C) మాయింటికి భోజనానికి రా! (D) మాయింటికి భోజనానికి రాబోకుమా

3. అమరావతి శిల్పాలు నాగార్జున కొండలోని మ్యూజియంలో భద్రపరిచారు.
(కర్మణి వాక్యం గుర్తించండి) [ ]

(A) అమరావతి శిల్పాలు నాగార్జున కొండ మ్యూజియంలో భద్రపరచలేదు

(B) అమరావతి శిల్పాలు నాగార్జున కొండలోని మ్యూజియంలో భద్రపరచబడినవి

(C) అమరావతి శిల్పాలు నాగార్జున కొండలో మ్యూజియంలో దాచారు

(D) అమరావతి శిల్పాలు నాగార్జున కొండలో ఉన్నాయి



www.sakshieducation.com

4. మానవునిచే ప్రకృతి ఒడి పాఠశాలగా చేసుకోబడింది.
(కర్తరి వాక్యం గుర్తించండి) [ ]

(A) మానవుడు ప్రకృతి ఒడిని పాఠశాలగా చేసుకున్నాడు.

(B) మానవుడు ప్రకృతి ఒడిని పాఠశాలగా చేసుకోలేదు.

(C) మానవునిచే ప్రకృతి పాఠశాలగా చేసుకోబడింది.

(D) మానవుడు ప్రకృతిలో పాఠశాల నిర్మించాడు.

5. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరనుకుంటున్నారు.
(పరోక్ష కథనం గుర్తించండి) [ ]

(A) ప్రజ్ఞ పద్యాలు బాగా పాడదని అందరనుకుంటున్నారు.

(B) ప్రజ్ఞ పద్యాలు బాగా పాడుతుందని ఎవరూ అనలేదు

(C) ప్రజ్ఞ పద్యాలు బాగా పాడలేదని అందరనుకుంటున్నారు.

(D) ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరనుకుంటున్నారు.

6. తనకు పల్లెలంటే ఇష్టమని సోము అన్నాడు. (ప్రత్యక్ష కథనం గుర్తించండి) [ ]

(A) ''నాకు పల్లెలంటే ఇష్టం'' అని సోము అన్నాడు.

(B) ''నేను పల్లెలంటే ఇష్టపడతాను'' అని సోము అన్నాడు.

(C) ''వానికి పల్లెలంటే ఇష్టం'' అని సోము అన్నాడు.

(D) ''అతనికి పల్లెలంటే ఇష్టం'' అని సోము అన్నాడు.

7. సినిమాలు జీవితాన్ని తీర్చిదిద్దగలవు.
(వ్యతిరేక వాక్యాన్ని గుర్తించండి) [ ]

(A) సినిమాలు జీవితాన్ని తీర్చబోవు.

(B) సినిమాలు జీవితాన్ని తీర్చవు.

(C) సినిమాలు జీవితాన్ని తీర్చిదిద్దలేవు.

(D) సినిమాలు జీవితాన్ని తీర్చిదిద్దుతాయి.

www.sakshieducation.com

www.sakshieducation.com



8. సీత సంగీతం, నృత్యం, నేర్చుకుంటున్నది. (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) సామాన్య వాక్యం (B) సంశ్లిష్ట వాక్యం

(C) సంయుక్త వాక్యం (D) కర్మణి వాక్యం

9. రామారావు మెట్లు ఎక్కుతూ, దిక్కులు చూస్తున్నాడు. (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) కర్మణి వాక్యం (B) సంశ్లిష్ట వాక్యం

(C) సంయుక్త వాక్యం (D) సామాన్య వాక్యం

10. ఆహా! ఎంత బాగుందీ! (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) ఆశ్చర్యార్థకం (B) విధ్యర్థకం

(C) ప్రేరణార్థకం (D) సందేహార్థకం

11. రమేష్ బడికి వస్తాడో, రాడో. (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) ప్రార్థనార్థకం (B) సందేహార్థకం

(C) ప్రశ్నార్థకం (D) నిషేధార్థకం

12. రైతులు కష్టపడగలరు. (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) సంభావనార్థకం (B) చేదర్థకం

(C) ప్రశ్నార్థకం (D) సామర్థ్యార్థకం

13. వైద్యుడు ప్రథమ చికిత్స చేసి, మందులు ఇస్తాడు. (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) క్త్వార్థము (B) శత్రర్థకం

(C) చేదర్థకం (D) అప్యర్థకం

14. అమరావతీ! నీకీర్తి చిరకాలం వర్ధిల్లుగాక! (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) ఆశీరర్థకం (B) నిశ్చయార్థకం

(C) సందేహార్థకం (D) ఆశ్చర్యార్థకం



www.sakshieducation.com

**02T (B)**

క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో తెలపండి.

15. నిమ్మకు నీరెత్తినట్లు

..........................................................................................

..........................................................................................

16. సుగ్రీవాజ్ఞ

..........................................................................................

..........................................................................................

17. పురిటిలోనే సంధి కొట్టడం

..........................................................................................

..........................................................................................

క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.

18. సమయసందర్భాలు

..........................................................................................

..........................................................................................

19. కాలధర్మం చెందుట

..........................................................................................

..........................................................................................

20. అడుగున పడి పోవుట

..........................................................................................

..........................................................................................



www.sakshieducation.com